క్లుప్తంగా

'సత్తు'కు శుభాకాంక్షలు తెలిపిన కిషన్‌రెడ్డి



కిషన్‌రెడ్డిని కలిసిన వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు మధ్య వేడుకలను నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వెంకటరమణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గ రాములు, చిలుకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కసిరెడ్డిని గెలిపిస్తేనే అభివృద్ధి



ఇంటింటి ప్రచారం చేస్తున్న యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అన్నారు. ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో బుధవారం నారాయణరెడ్డికి మద్దతుగా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఆమనగల్లు అధ్యక్షుడు శ్రీకాంత్, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఫరీద్, నాయకులు సాయిలు, సుదర్శన్, కృష్ణ, రాములు, బల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

మద్యాన్ని నిషేధించాలి

టీసీపీఐ అభ్యర్థి మాధవరెడ్డి



ఎన్నికల ప్రచారంలో టీసీపీఐ మాదవరెడ్డి

ఇబ్రహీంపట్నం: అసెంబ్లీ ఎన్నికలు పూర్తైయ్యే వరకు రాష్ట్రంలోని మద్యాన్ని నిషేధించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీసీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో మద్యం ఎరులైపారుతోందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తోందని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శేఖర్, జంగారెడ్డి, నానునాయక్, సత్తయ్య, సైదయ్య, నీలమ్మలు పాల్గొన్నారు.

అమ్మవారి చీర వేలం



నిమజ్జనానికి తరలుతున్న దుర్గామాత

ఇబ్రహీంపట్నం: దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని చర్లపటేల్‌గూడలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొలిప్న దుర్గామాతను బుధవారం అట్టహాసంగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా అమ్మవారి చీరను రూ.78,001 చిట్టి రమేశ్, ముక్కుపుడకను రూ.51,001 చిట్టే రాములు, అమ్మవారి లడ్డూను శేరిగూడకు చెందిన జగన్ రూ. 52,001కు కైవసం చేసుకున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మారమోని నగేశ్, ఉపాధ్యక్షుడు కర్రె శేఖర్‌లు తెలిపారు.

విజేతలకు బహుమతులు



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మాలెపల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా యువకులకు క్రీడోత్సవాలు నిర్వహించారు. రెండు రోజులపాటు యువకులకు క్రికెట్, వాలీబాల్, క్యారం, చెస్, రింగ్‌బాల్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన యువకులకు డీఏఓ పబ్బతి రాములు, మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, స్థానిక నాయకులు రవి కుమార్, రమణ, కృష్ణయ్య, శ్రీనివాస్, యాదగిరిరెడ్డి, చంద్రయ్యలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

- మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- మార్నింగ్ వాక్ చేస్తూ ఎమ్మెల్యే ప్రచారం
- బీఆర్‌ఎస్ విజయానికి కృషి చేస్తామని కాలనీవాసుల హామీ



కిషన్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ

తుర్కయంజాల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హాయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి దక్కాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తుర్కయంజాల్‌లోని శ్రీరామ్‌నగర్, జనచైతన్య కాలనీ, గంగిరెడ్డి నగర్, సూర్యసాయి నగర్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. అనంతరం ఆయా కాలనీల్లో సమావేశాలు నిర్వహించి కాలనీ వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, మున్సిపాలిటీ యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకుర్మ కార్తీక్, మహిళా విభాగం అధ్యక్షురాలు అశ్విని, వార్డు అధ్యక్షుడు యాదిరెడ్డి, నాయకులు మేతరి శంకర్, మోహన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మున్సిపాలిటీ బూత్ స్థాయి ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు, ముఖ్య పార్టీ నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పార్టీ అప్పగించిన పనిని చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. నాలుగోసారి కిషన్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తాల్‌ళ మహేశ్‌గౌడ్, ఆకుల సురేశ్, వేణుగోపాలరావు, జగదీశ్వర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆచారిని గెలిపించుకుంటాం

పార్టీ మండలాధ్యక్షుడు రవిగౌడ్



బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రవిగౌడ్, తదితరులు

తలకొండపల్లి: కల్వకుర్తిలో బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రవిగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. తల్లోజ్ ఆచారిని కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపించుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని చుక్కాపూర్‌లో బీజేపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 40 ఏళ్లగా ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఆచారిని గెలుపించాలని కోరారు. బీజేపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. 20 ఏళ్లగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, ఆచారి గెలుపుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి శ్రీశైలంయాదవ్, బూత్ అధ్యక్షుడు మదర్‌గౌడ్, నాయకులు ఎల్లయ్య, రామాంజనేయులు, జనార్దన్, కురుమయ్య, మాధవులు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

కడ్తాల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలో స్థానిక ఎస్‌హెచ్‌ఓ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసుల కవాతు నిర్వహించారు. కవాతులో పోలీసు అధికారులు, సిబ్బంది ఆర్మీ బలగాలు పాల్గొన్నాయి. జాతీయ రహదారితో పాటు, ప్రధాన కాలనీల మీదుగా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పోలీసు బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. శాంతిభద్రతలకు విగాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిశంకర్‌గౌడ్, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

తలకొండపల్లి: ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలుపించుకుందామని మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించి తిరిగి సీఎం అవుతారని జోస్యం చెప్పారు. బుధవారం మండలంలోని అంతారం, జూలపల్లి గ్రామాల్లో జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా వెంకటేశ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు. నియోజకవర్గాన్ని జైపాల్‌యాదవ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రజలు బీఆర్‌ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కల్వకుర్తిలో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సీఎల్ శ్రీనివాసుయాదవ్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నర్సింహ, సర్పంచ్ అలివేలు, విజయారెడ్డి, గోపాల్‌నాయక్, వెంకటయ్యయాదవ్, చంద్రయ్య, తిరుపతయ్య, జ్యోతయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఏసీపీ భీంరెడ్డి

- ఏసీపీ భీంరెడ్డి

మీర్‌పేట: ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వనస్థలిపురం ఏసీపీ భీంరెడ్డి సూచించారు. ఎన్నికల నేపథ్యంలో రాచకొండ పోలీసు కమిషనర్ ఆదేశాలతో ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందనవనంలో సెంట్రల్ రిజర్వ్ పోలీసులతో కలిసి స్థానిక పోలీసులు కవాతు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నందనవనం ప్రాంతం పెద్ద బస్తీ కావడం, ఓటర్లు ప్రలోభాలకు గురయ్యే అవకాశం ఉన్నందున కవాతు నిర్వహించామని పేర్కొన్నారు. ఇప్పటికే రౌడీషీటర్లు, కేసులున్న వారిని, అనుమానాస్పద వ్యక్తులను ముందస్తుగా బైండోవర్ చేశామని తెలిపారు. ఇబ్బందులుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కవాతులో ఎల్‌బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వర్‌రావు, మీర్‌పేట సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐలు గోవింద్‌స్వామి, బద్యానాయక్, ఇరోజీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాధనం వృథా

- ఎస్‌యూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తం



అమర వీరుల స్థూపం వద్ద నినదిస్తున్న ఎస్‌యూసీఐ పార్టీ నాయకులు

బడంగ్‌పేట: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల లక్ష కోట్ల ప్రజాధనం వృధా అయిందని ఎస్‌యూసీఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తం ధ్వజమెత్తారు. బుధవారం అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి.. కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ, లక్ష్మి బ్యారేజీలను ఎస్‌యూసీఐ పార్టీ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతలాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లక్షల కోట్లతో నిర్మించిన లక్ష్మి, మేడిగడ్డ బ్యారేజీలో కుంగిపోతున్నాయని దుయ్యబట్టారు. ప్రాజెక్టు నిర్మాణ దశలోనే ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదని ఇంజనీరింగ్ నిపుణులు, మేధావులు చెబుతున్న పట్టించుకోలేదని విమర్శించారు. నేడు 19,20,21 పిల్లర్లు కుంగిపోతున్నాయని తెలిపారు. నాశిరకం పనుల వల్ల నాణ్యత దెబ్బతిన్నదన్నారు. దీంతో లక్షల కోట్ల ప్రజాధనం నేల పాలు అయిందని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ సహాయ కార్యదర్శి రాజేశ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఝాన్సీ, మేడ్చల్ జిల్లా కార్యదర్శి రామస్వామి, సాయిబాబ తదితరులున్నారు.

నేడు చేవెళ్లలో కాంగ్రెస్ సమావేశం

చేవెళ్ల: మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జె. శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఉదయం 10:30గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్, నియోజకవర్గం నాయకులు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్‌నాయకులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



ఆమనగల్లులో నిర్వహించిన దుర్గామాత శోభాయాత్ర

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అంగరంగవైభవంగా నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. 11 రోజుల పాటు పూజలందుకున్న దుర్గామాత శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరలు, లడ్డూ వేలం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి.. సురసముద్రం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, కోశాధికారి డా.శ్రీనివాస్, సభ్యులు లక్ష్మయ్య, కండె హరిప్రసాద్, చంద్రశేఖర్, రాము తదితరులు ఉన్నారు.

పద్మశాలీసంఘం ఆధ్వర్యంలో

ఆమనగల్లు పట్టణంలోని భక్తమార్కండేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం ఆవరణలో దుర్గమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి శివలింగం, కోశాధికారి సత్యరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి



వంటశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రాము

ఆమనగల్లు: ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము కోరారు. ఆమనగల్లు పట్టణంలోని భక్తమార్కండేయస్వామి ఆలయంలో బుధవారం వంటశాల నిర్మాణానికి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బాలకృష్ణతో కలిసి రాము శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తోటివారికి సాయం చేయాలని సూచించారు. ఆలయాల అభివృద్ధికి తనవంతుగా సాయం అందజేస్తామని తెలిపారు. అనంతరం రామును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, పద్మశాలీసంఘం కార్యదర్శి శివలింగం, కోశాధికారి సత్యరాములు, యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి, నాయకులు అప్పం శ్రీను, వెంకటేశ్, ఈశ్వరయ్య, కేశవులు, రమేశ్, కోట రాఘవేందర్, భిక్షపతి, మురళి, పాండు, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంక్‌లైన్ మరమ్మతులు పట్టవా?



పద్మావతి కాలనీలో కుంగిపోయిన ట్రంక్‌లైన్ మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జీవన్‌రెడ్డి

హయత్‌నగర్: నెలలు గడుస్తున్నా డ్రైనేజీ ట్రంక్ లైన్‌కు మరమ్మతులు చేయక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో చెప్పాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్త చేశారు. బుధవారం ఆయన పద్మావతి కాలనీలో కృంగి పోయిన ట్రంక్‌లైన్ మ్యాన్‌హోల్‌ను పరిశీలించారు. నెలలు గడుస్తున్నా ఎందుకు ఈ మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయడం లేదని, ప్రజల సమస్యలపై అధికారులు బాధ్యత తీసుకోవడం లేదని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీ వాసులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రంక్ లైన్ మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.

దత్తన్న ఆశీర్వాదం తీసుకున్న అందెల



అలయ్ బలాయ్‌లో పాల్గొన్న శ్రీరాములు

బడంగ్‌పేట్: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, అలయ్ బలయ్ చైర్మన్ బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తన్న ఆశీర్వాదం తీసుకున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాలు మరిచిపోకుండా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుందని తెలిపారు.

కిసాన్‌మోర్చా కార్యదర్శిగా రవీందర్

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొత్త కుంటతండాకు చెందిన రవీందర్‌నాయక్‌ను నియమించారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రవీందర్‌నాయక్‌కు నియామకపత్రాన్ని మాజీ జెడ్పీటీసీ హరిప్రసాద్, మండల బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి ప్రభాకర్, నాయకులు నర్సింహ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బట్టేల్‌గుట్ట బహుబాగు

ఆధునికీకరణకు రూ.2 కోట్లు

- నాడు సైనికుల స్థావరం.. నేడు పర్యాటక ప్రాంతం
- కోటలో పార్కు, వాకింగ్ ట్రాక్
- అందరి సహకారంతో అభివృద్ధి



కోటలో బుద్ధ విగ్రహం

బడంగ్‌పేట్: శిథిలమైన గోడలు, రాళ్ల రప్పలు, పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలతో ఎవరూ పట్టించుకోని పాతగుట్ట. మంత్రి సబితారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో నేడు కొత్తరూపు సంతరించుకుంది. ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చిక బైళ్లు, ధ్యాన ముద్రలో అందరికీ స్వాగతం పలుకుతున్న తథాగతుడు. నిజాం కాలం నాటి కళావైభవం.. ఇవన్నీ కలగలిసి ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా బట్టేల్‌గుట్ట నిలిచింది.

బట్టేల్‌గుట్ట చరిత్ర

బడాజంగ్‌పేట్ అంటే నైజాం సిద్ధ సైన్యం ఉండే స్థావరం అని అర్థం. బట్టేల్‌గుట్ట వందల ఏండ్ల కిందట సైనిక స్థావరానికి నిలయంగా ఉండేది. బడంగ్‌పేట చుట్టూ పెద్ద కోట బురుజులు, గ్రామ ప్రధాన కూడలిలో నిజాం నాకా ఉండేది. ఇక్కడ వజ్రాలు, వైఢూర్యాలు అమ్మేవారని స్థానికులు చెబుతున్నారు. చుట్టూ 30 అడుగుల ఎత్తులో కోటగోడ, మధ్యలో సిద్ధ సైన్యం, రాణి నివాసం. రెండు వేల మీటర్ల ఎత్తులో బురుజు. ఈ బురుజుపై నుంచే శత్రుసైన్యాన్ని పసిగట్టేవారు. అయితే ఎవరూ పట్టించుకోకపోవడంతో రాణి నివాసం, రాణి స్నానం చేసే స్విమ్మింగ్‌పూల్, మెట్లబావి కాలగర్భంలో కలిసిపోయాయి. నేడు గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సహకారంతో బట్టేల్‌గుట్టకు తిరిగి జీవం పోశారు.

పూర్వవైభవం



బట్టేల్‌గుట్ట

బడంగ్‌పేటలోని బట్టేల్‌గుట్ట నుంచి చూస్తే చార్మినార్ నాలుగు గుమ్మటాలు కనిపించేవని స్థానికులు చెబుతారు. నగరం విస్తరించడంతో పాటు పెద్దపెద్ద భవంతులు నిర్మించడంతో చార్మినార్ కనిపించడం లేదని అంటున్నారు. శిథిలమవుతున్న బట్టేల్‌గుట్టకు పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు మంత్రి సబితా రెడ్డి, బడంగ్‌పేట కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్లు సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పచ్చని గడ్డి, రకరకాల పూలు, చుట్టూ ఇనుప కంచెతో పది పీట్ల మేరా ప్రహరీ, గుట్టను చూసేందుకు పాలరాతి బల్లను ఏర్పాటు చేశారు.

బడంగ్‌పేటకు ఐకాన్



చారిత్రక ప్రాంతమైన బట్టేల్‌గుట్ట 30వ డివిజన్‌లో ఉండడం సంతోషం. గుట్ట అభివృద్ధికి రూ.2 కోట్లు వెచ్చించారు. బడంగ్‌పేటకు ఒక ఐకాన్ ఉండాలని భావించి.. బట్టేల్‌గుట్టను బడంగ్‌పేట మునిసిపల్ కార్పొరేషన్‌కు లోగో ముద్రగా ఏర్పాటు చేశారు. –భీమిడి స్వప్న, 30 డివిజన్ కార్పొరేటర్, బడంగ్‌పేట

బుద్ధ విగ్రహం ఏర్పాటు

బట్టేల్‌గుట్టపై ధ్యానలో ఉన్న బుద్ధుడి విగ్రహాన్ని నెలకొల్పారు. వాకింగ్ చేసేందుకు ట్రాక్, పచ్చని మైదానంలో యోగా చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. అన్ని వసతులు కల్పించడంతో సందర్శకుల తాకిడి కూడా పెరిగింది.